క్లుప్తంగా

గంగమ్మ ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ



మైక్‌సెట్ అందజేస్తున్న దాతలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని అల్లీపురం రోడ్డులో గల శ్రీగంగమ్మ ఆలయానికి దొంతిరెడ్డి శేషిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు నరసింహారెడ్డి, రాంరెడ్డిలు రూ.25వేలు విలువ గల మైక్‌సెట్‌ను శనివారం బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ జాల కిరణ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ భద్రంరాజు వెంకటరామారావు, మాజీ సర్పంచ్ గుర్రం మట్టారెడ్డి, చింతకాయల శ్రీనివాస్‌యాదవ్, భాషం వీరబాబు, వీరబాబు, నరేష్, లచ్చయ్య, లాలయ్య, తదితరులున్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదానం చేస్తున్న యువకులు

నేరేడుచర్ల : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పాత నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ట్రస్ట్ ఆర్గనైజర్ దేవిరెడ్డి నాగిరెడ్డి నేతృత్వంలో 50 మందికి పైగా యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు వంశీ, సాయి, శివశంకర్, రమేష్, శ్రీపతి, నవీన్, తిరుమల బ్లడ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల నిర్మించేందుకు నడిగూడెంకు చెందిన పసుపులేటి అనసూర్యమ్మ జ్ఞాపకార్థంగా ఆమె భర్త రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు పసుపులేటి భిక్షం రూ.లక్ష, పసుపులేటి పద్మావతి జ్ఞాపకార్థంగా ఆమె భర్త పసుపులేటి శ్రీనివాస్ రూ.లక్ష విరాళాన్ని శనివారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, కోశాధికారి బుస్సా మహేష్, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి గ్రామోత్సవం



మఠంపల్లిలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్తులు

మఠంపల్లి : మండల కేంద్రంలో శ్రీఅయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో శ్రీస్వామివారి విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు శ్రీకనదుర్గ అమ్మవారి ఆలయంలో అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గురుస్వామి సత్యనారాయణ, అర్చకులు సూర్యనారాయణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన కోటేశ్వర్ అనారోగ్యానికి గురై సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా శనివారం ఆ గ్రామ సర్పంచ్ కుమారుడు నర్సాపూర్ సీఐ షేక్ లాల్‌మధార్ రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అతని సోదరుడు షేక్ అలీపాషా ద్వారా బాధితుడి భార్యకు అందించారు. ఆయన వెంట గ్రామ యువకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి..

మోతె : మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంపురంతండాకు చెందిన ఓర్సు రాయుడు, దేవి మృతి చెందారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. టీఆర్ఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

మఠంపల్లి : మండలంలోని కొత్తతండా, మట్టపల్లి, లాలితండాలలో నూతన సంవత్సర క్యాలెండర్లను శనివారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ దాసరి విజయలక్ష్మివెంకటరమణ, ఎంపీటీసీ లక్ష్మీభరత్‌నాయక్, మాజీ ఎంపీటీసీ వీనానాయక్, నాయకులు బాలునాయక్, అయ్యప్ప, రంగానాయక్, మురళి, ధర్మేంద్ర, నాగేశ్వరరావు, బాబు ఉన్నారు.

వాడవాడలా 'భోగి' సంబరాలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో భోగి వేడుకలను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నాపెద్ద అనే తేడా లేకుండా అందరూ వేకువజామునే ఒకచోట చేరి భోగిమంటలు వేశారు. మహిళలు వాకిట్లో తీరొక్క రంగులతో ముగ్గులు వేశారు. పలు ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటాలు ఎగురువేసి అలరించారు. పలుచోట్ల గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. – సాక్షి నెట్‌వర్క్



కోదాడరూరల్ : కొమరబండలోని తేజ విద్యాలయంలో భోగి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



పాలకవీడు : డెక్కన్ సిమెంట్ పరిశ్రమ కాలనీలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు



హుజూర్‌నగర్‌లో భోగి మంటలు వేస్తున్న ప్రజలు



కోదాడఅర్బన్ : కేఎస్ అపార్ట్‌మెంట్ ఆవరణలో..



కోదాడరూరల్ : తేజ విద్యాలయంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో..



చిలుకూరులో చిన్నారిపై భోగి పండ్లు పోసి ఆశీర్వదిస్తున్న మహిళలు



మోతెలో ముగ్గులు వేస్తున్న మహిళలు



హుజూర్‌నగర్‌లో..



నేరేడుచర్లలో ముగ్గు వేస్తున్న మహిళలు



చిలుకూరులో..

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏఎస్పీ సురేందర్‌రెడ్డి



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ సురేందర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో కౌన్సిలర్ జక్కుల వీరయ్య ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం హైదరాబాద్ అడిషనల్ ఎస్పీ సుంకి సురేందర్ రెడ్డి, నగర పంచాయతీ మాజీ చైర్మన్ జక్కుల వెంకయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా పాడి పంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జక్కుల మల్లయ్య, కోతి సంపత్ రెడ్డి, జక్కుల నాగలింగయ్య, నరేందర్, సైదులు, వీరయ్య, వెంకన్న, శ్రీకాంత్, కిరణ్, పాపయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ఆహార సబ్సిడీని ఎత్తివేసేందుకు కుట్ర

మోతె : ఆహార సబ్సిడీ పథకాన్ని మోదీ ప్రభుత్వం ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోందని, అలా చేస్తే బీజేపీకి పతనం తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ తప్పుడు విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జనవరి 26న దేశవ్యాప్తంగా జరిగే ట్రాక్టర్ ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి గోపి, కార్యకర్తుల పాల్గొన్నారు.

బియ్యం అందజేత

మునగాల : కోదాడ పట్టణంలోని 27వ వార్డులో ఆటో డ్రైవర్ షేక్ బాబు కొంతకాలంగా పక్షవాతానికి గురై ఇంటివద్దే ఉండి చికిత్స పొందుతున్నాడు. దీంతో అతని కుటుంబం గడవడం కష్టతరంగా మారింది. కాగా శనివారం మునగాల మండల వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుడు కేతిరెడ్డి మోహన్‌రెడ్డి 50 కేజీల బియ్యాన్ని బాబుకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ పట్టణ అధ్యక్షుడు నెమలి సుధాకర్ పాల్గొన్నారు.

'హాత్ సే హాత్ జోడో' యాత్రను జయప్రదం చేయాలి

● ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్

హుజూర్‌నగర్ : ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల బ్లాక్, మండల అధ్యక్షులు, పీసీసీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 26 నుంచి హాత్ సే హాత్ జోడో అభియాన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అన్ని మండలాల్లో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు.

ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి..

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతిపాదించిన ఎస్టీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఈ నెల 22న నిర్వహించే గిరిజన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లపై హుజూర్ నగర్ – కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, గిరిజన నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారం, సమష్టి కృషితో గిరిజన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో గిరిజనులకు, గిరిజన ప్రాంతాలకు చేసిన పనులను తెలియజేయాలని, బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. అధికార పార్టీ వారు పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై వత్తిడి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మనం ఎవరి జోలికి పోవద్దని, మనజోలికి ఎవరైనా వస్తే వాళ్ల అంతు చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, అరుణ్‌కుమార్, మంజునాయక్, బాణోతుబాబు, కొట్టే సైదేశ్వరరావు, బూక్యా గోపాల్, మోతీలాల్, ఎ.శ్రీనూనాయక్, వంగవీటి రామారావు, మల్లికార్జున్, కోణతం వెంకటరెడ్డి, సీహెచ్ వీరారెడ్డి, భాస్కర్, నిజాముద్దీన్, డీపీ, సుబ్బారావు, యరగాని నాగన్న, అంజిరెడ్డి, సామ్యా నాయక్, నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కోదాడ : మున్సిపాలిటీ పరిధిలోని 20, 34వ వార్డులలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలకు ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దళితబంధు ఆశ చూపించి రాష్ట్ర ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందని దీన్ని దళిత సంఘాలు గ్రహించి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. వచ్చే సంక్రాంతి పండుగను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరుపుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగవేటి రామారావు, కందుల కోటేశ్వరరావు, వంటిపులి వెంకటేష్, గంధం యాదగిరి, కాంపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో..

మోతె : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని నామవరం గ్రామంలో నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తండు యాదమ్మ మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

18న ఖమ్మంలో బీఆర్ఎస్ సభ



కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చింత కవితారాధారెడ్డి

కోదాడరూరల్ : ఖమ్మంలో ఈ నెల 18న నిర్వహించబోయే బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన మండల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీతో దేశంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని అన్నారు. మండల నాయకులు సమన్వయంతో మండలం నుంచి 5వేల మందికి తక్కువ కాకుండా సభకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్, సమన్వయ కమిటీ సభ్యులు శంకరశెట్టి కోటేశ్వరావు, గంటా శ్రీను, గడిపుడి శ్రీకాంత్, ముత్తవరపు రమేష్, పొట్లా కిరణ్, వేలాద్రి, ఉద్దండు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

మునగాల : ఖమ్మం పట్టణంలో ఈనెల 18న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

అనంతగిరి : ఖమ్మంలో ఈ నెల 18న సీఎం కేసీఆర్ పాల్గొనే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు ఐదు వేల మంది సభకు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, సర్పంచ్‌లు వేనేపల్లి వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు బాణోతు చరణ్‌నాయక్, బుర్ర పుల్లారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, స్వరూపరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదా రంగనాథులస్వామి కల్యాణం



హుజూర్‌నగర్‌రూరల్ : గోదాదేవి రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌లో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు



నేరేడుచర్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు



గరిడేపల్లిలో..

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి రంగనాథులస్వామి కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో మంజరి ఉత్సవం, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, మాజీ చైర్మన్ కొత్తా నాగరాజు, ధర్మకర్తలు యరగాని రామస్వామి, రాగం లింగయ్య, వెంకటేశ్వర్లు, గురుస్వామి, మట్టయ్య, కిరణ్‌గౌడ్, కనకయ్య, గోపాల్, లింగయ్య, మల్లయ్య, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎంపీ ఉత్తమ్ పూజలు..

బూరుగడ్డలోని శ్రీ ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత పద్మనాభ స్వామిని, ఆళ్వారులను, గోదాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. అన్నదానాన్ని ప్రారంభించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, శివారెడ్డి పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి రంగనాయకుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలు, పూలతో అలంకరించి భద్రపీఠంపై అధిష్టింప జేశారు. తదుపరి విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణధారణ, అనంతరం మహాసంకల్పం, చూర్ణిక, మంగళాష్టకాలను వేద పండితులు శ్రావ్యంగా స్తుతించారు. కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగళ్య సూత్రధారణ, తలంబ్రాలు కల్యాణ ఘట్టాలను పూజారులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా జరిపారు. స్థానాచార్యులు, ఆలయ అధికారి, అభివృద్ధి కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలంలో..

మండలంలోని గరిడేపల్లి, పొనుగోడులో శనివారం శ్రీగోదా సమేత రంగనాయకస్వామి తిరు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. సర్పంచ్ జోగు సరోజనమ్మ, మాజీ చైర్మన్ ఎల్లావుల పిచ్చయ్య, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, బండా నర్సిరెడ్డి, మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, అర్చకులు కృష్ణవంశీ, శ్రీనివాసచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో, మండల పరిధిలోని పెంచికల్‌దిన్న రామాలయంలో శనివారం గోదాదేవి– రంగనాయకుల కల్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశాస్త్రి, శ్రీపాదశర్మలు వేడుకలను ఘనంగా జరిపించారు. అదేవిధంగా పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్లు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేష్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.


సంతానవేణుగోపాలస్వామి ఆలయంలో..

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల సంతానవేణుగోపాలస్వామి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా గోదాదేవి రంగనాథులస్వామి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు ముదుంబ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మహాసంకల్పపఠనం, కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల సమర్పణ వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో యాదా సురేష్, శ్రీనివాసరావు, హనుమంతరావు, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, మాల్యాద్రి, వీరబాబు ఉన్నారు.


సిరిపురం శ్రీకోదండరామస్వామి ఆలయంలో..

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో గల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి రంగనాయకులస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ నర్సయ్య, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.


మేళ్లచెరువు : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రేవూరులో శ్రీ రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి ఆలయం, పలు ఆలయాల్లో శ్రీ గోదా సహీత రంగనాయక స్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, మాంగల్యధారణ, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వీధుల్లో దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంతం వరప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : కల్యాణంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు



నడిగూడెం : సిరిపురంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు



కోదాడరూరల్ : తొగర్రాయిలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఆలయ చైర్మన్, భక్తులు

5 వేల మంది తరలిరావాలి

చిలుకూరు : ఖమ్మంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ పార్టీ సభకు మండలం నుంచి 5 వేల మంది తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య తెలిపారు. శనివారం చిలుకూరులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు కార్యకర్తలను భారీగా తరలించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, మండల ప్రధాన కార్యదర్శి నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ ఎంపీపీలు బజ్జూరి వెంకట్‌రెడ్డి, కొండా అన్నపూర్ణ, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్లు అలసకాని జనార్దన్, బాషం సైదులు, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, పార్టీ మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోతె : ఖమ్మం పట్టణంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సిరికొండ పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, నూకల శ్రీనివాసరెడ్డి, దేవుల రామకోటి, శ్రీనివాస్, పాల్గొన్నారు.